షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక







సంపుటి : 1 సంచిక : 206 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 24 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 206 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 24 june 2024 PAGES : 8 PRICE : 3/-




# బీజేపీలో క్యాడర్ ఫియర్

## అధ్యక్ష రేసుపై ఆసక్తికర చర్చ

## పార్టీ కీలక నేతలను కలిసేందుకు ఫియర్!

## తెలంగాణ బీజేపీలో కొత్త, పాత లీడర్ల మధ్య కోల్డ్ వార్..

- కిషన్ రెడ్డి, బండి సంజయ్.. కేంద్ర మంత్రులుగా అవకాశం దక్కిన నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఎవరికి ఇస్తారనేది ఇప్పుడు హాట్ టాపిక్
- కిషన్ రెడ్డి స్థానంలో కొత్తవారిని నియమిస్తారనే ప్రచారం
- పార్టీ కీలక నేతలను కలిసేందుకు ఫియర్..!
- రాష్ట్రంలో ఓట్ల శాతం గణనీయంగా పెంచుకున్న కమలనాథులకు కొత్త చిక్కు
- ఫలానా వారి మనిషి అంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు రావేమోనని క్యాడర్‌లో భయం
- బీజేపీ రాష్ట్ర నేతల మధ్యవిభేదాలు నివురుగప్పిన నిప్పులా ఉన్న నేపథ్యంలో ఒక నేత దగ్గరకు వెళ్తే.. మరో నేత ఫీల్ అవుతారేమోనని బీజేపీ శ్రేణులకు గుబులు
- బీజేపీలో కొత్త, పాత నేతల మాటల ఆసక్తికర చర్చ

హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ 8 లోక్ సభ స్థానాల్లో గెలిచిన జోష్‌లో ఉంది. రాష్ట్రంలో ఓట్ల శాతం గణనీయంగా పెంచుకున్న కమలనాథులకు కొత్త చిక్కు వచ్చి పడింది. తెలంగాణలో బీజేపీ ఫేస్‌గా చెప్పుకునే నేతలంతా ఎంపీలుగా గెలిచారు. ఇద్దరు కేంద్ర మంత్రి వర్గంలో స్థానం సంపాదించుకున్నారు. వీరికి తోడుగా బీజేపీ నుంచి 8 మంది ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీ ఉండనే ఉన్నారు. వీళ్లే కాకుండా అదనంగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ జాతీయ నేతగా ఉన్నప్పటికీ తెలంగాణ బీజేపీలో కీలకంగా ఉన్నారు. ప్రజా ప్రతినిధుల సంఖ్య భారీగా పెంచుకున్న తెలంగాణ బీజేపీకి అసలు సమస్యే ఇక్కడే మొదలైంది. పార్టీ నుంచి ప్రజా ప్రతినిధులు పెరగడంతో ఆటోమెటిక్‌గా పార్టీలో పవర్ సెంటర్స్ ఎక్కువయ్యాయి. బీజేపీ రాష్ట్ర సారథిగా సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి.. కేంద్ర మంత్రి వర్గంలో మరోసారి చోటుదక్కించుకున్నారు. కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. గెలిచిన ఎంపీల్లో ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ వీళ్లంతా ఎవరికి వారు పార్టీలో పవర్ సెంటర్స్‌గానే చెప్పుకోవచ్చు. గెలిచిన ఎంపీలను సన్మానించడానికి వెళ్లిన నేతలు.. ఫోటోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడానికి భయపడుతున్నారు. కిషన్ రెడ్డి మనిషిగా.. బండి సంజయ్ మనిషిగా.. ఈటల రాజేందర్ మనిషిగా ముద్ర పడితే.. పొలిటికల్ కేరియర్ ఇబ్బందిగా మారే ప్రమాదం - మిగతా3లో

# పార్టీలో మార్పుచేర్పులు!

- నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్ రెడ్డి
- అటు పార్లమెంట్, ఇటు ఏఐసీసీ నేతలతో కీలక భేటీ
- నామినేటెడ్ పోస్టులు, మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక వంటి అంశాలపై అధిష్ఠానంతో చర్చించే అవకాశం
- పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన మేరకు ఫలితాలు సాధించకపోవడంతో నామినేటెడ్ పోస్టుల భర్తీని పునస్సమీక్షించాలని అధిష్ఠానం నిర్ణయించినట్టు సమాచారం
- సీనియార్టీ ప్రాతిపదికన కాకుండా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పనితీరు ఆధారంగా పోస్టులను భర్తీ చేయాలని పార్టీ పెద్దల యోచన



హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీ వెళ్లనున్నారు. నామినేటెడ్ పోస్టులు, మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక వంటి అంశాలపై అధిష్ఠానంతో చర్చించే అవకాశం ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన మేరకు ఫలితాలు సాధించకపోవడంతో నామినేటెడ్ పోస్టుల భర్తీని పునస్సమీక్షించాలని అధిష్ఠానం నిర్ణయించినట్టు సమాచారం. సీనియార్టీ ప్రాతిపదికన కాకుండా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పనితీరు ఆధారంగా పోస్టులను భర్తీ చేయాలని పార్టీ పెద్దలు యోచిస్తున్నట్టు తెలిసింది. అలాగే తమతో చర్చించకుండానే నామినేటెడ్ పోస్టులు ప్రకటించారని మంత్రులు, ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు కొందరు సీఎం రేవంత్ రెడ్డిపై అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ఆధారంగా వీటిలో మార్పుచేర్పులు ఉంటాయని అధిష్ఠానం అప్పుడు వారికి హామీ ఇచ్చింది. అలాగే మంత్రి పదవులను కూడా ఆశించే వారి సంఖ్య భారీగా ఉండటంతోఈ నేపథ్యంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన రాష్ట్రానికి చెందిన అంశాలపై ఎంపీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసి పాలనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించిన సీఎం - మిగతా3లో



# టేక్మాల్ వ్యాప్తంగా ఏరులై పారుతున్న మద్యం

- వార్తలకు స్పందించని ఎక్సైజ్ అధికారులు
- విచ్చల విడిగా విక్రయాలు మద్యం సీసా పై అధికంగా వసూళ్లు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- మేమున్నామంటూ వైన్స్ షాపుల యజమానుల భరోసా
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి జూన్ 23

మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని టేక్మాల్ మండల వ్యాప్తంగా బెల్టు షాపుల వ్యాపారం జోరందుకుంటున్నాయి ఒక్కో మద్యం బాటిల్ పై అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నా పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు అంటూ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు టేక్మాల్ మండలంలో రోజు రోజుకు - మిగతా3లో

## హైదరాబాద్ -విజయవాడ హైవేపై

# 17 బ్లాక్ స్పాట్ల గుర్తించాం

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- రూ. 325 కోట్లతో పనులు చేపడుతాం
- రానున్న నాలుగున్నర సంవత్సరాలలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేదలకు ఇండ్లతో పాటు, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం
- ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల రుణమాఫీని పూర్తి చేస్తాం
- వారం రోజుల్లో పేదలకు ఇంది రమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమం చేపడతాం



నల్లగొండ

హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై 17 బ్లాక్ స్పాట్లను గుర్తించాం. రూ. 325 కోట్లతో పనులు చేపడుతామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాలలో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న నాలుగున్నర సంవత్సరాలలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేదలకు ఇండ్లతో పాటు, - మిగతా3లో



## నేటి నుంచే పార్లమెంటు తొలి సమావేశాలు

- ప్రమాణ స్వీకారం చేయనున్న ఎంపీలు
- మోదీ తరువాత మంత్రులు, సహాయ మంత్రులు, తరువాత మిగతా ఎంపీలు రాష్ట్రాల వారీగా అక్షర క్రమంలో ప్రమాణం
- ఎంపీల ప్రమాణం అనంతరం జూన్ 26న లోక్ సభ స్పీకర్ ఎన్నిక కార్యక్రమం
- జులై 3వ తేదీ వరకు పార్లమెంటు సమావేశాలు

## సీఎం అంటే కటింగ్ మాస్టరా..?

# కొత్త నిర్వచనమా..?

- రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్
- ప్రతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యకు కోతపెట్టడమే లక్ష్యమా..?
- నాడు పరుగు పరుగున వెళ్లి రైతులను లోన్ తెచ్చుకోమన్నారు
- నేడు రూ.2లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారు



హైదరాబాద్

సీఎం అంటే కటింగ్ మాస్టరా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. ప్రతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యకు కోతపెట్టడమే లక్ష్యమా..? సీఎం అనే పదానికి ఇదే సరికొత్త నిర్వచనమా? అంటూ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు. నాడు పరుగు పరుగున వెళ్లి రైతులను లోన్ తెచ్చుకోమన్నారని.. నేడు రూ.2లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రూ.39వేలకోట్లు.. ఇప్పుడు రూ.31వేలకోట్లకు కటింగ్ పెట్టి కుదించారన్నారు. పాసుబుక్కులు లేవనే నెపంతో లక్షల మందికి - మిగతా3లో

# ఇన్ స్పైర్ మనక్ జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ కు ఎంపికైన భవ్య శ్రీ

**షణ్ముఖ వెలుగు భద్రాచలం టౌన్ ప్రతినిధి జూన్ 23** భద్రాచలం పట్టణంలోని త్రివేణి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పారెల్లి భవ్యశ్రీ పదవ తరగతి ఇన్ స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు ఇన్ స్పైర్ మనక్ 2022- 23 సంవత్సరానికి గాను జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ లో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ విద్యార్థిని పారెల్లి భవ్య శ్రీ 2023-24 సంవత్సరంలో త్రివేణి పాఠశాలలో పదో తరగతి 10 జిపిఏ సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఒకే సంవత్సరం రెండు విజయాలను సొంతం చేసుకున్న భవ్యశ్రీ ని త్రివేణి పాఠశాల అధ్యాపక బృందం పాఠశాల ఆవరణలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగాల మంజుల మాట్లాడుతూ భవ్య శ్రీ సాధించిన ఈ విజయంతో భద్రాచలం త్రివేణి పాఠశాల కీర్తి రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి వెళ్లిందని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భవ్యశ్రీ ని స్ఫూర్తిగా తీసుకొని భద్రాచలం త్రివేణి పాఠశాలకు తల్లిదండ్రులకు భద్రాచలం పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు వైస్ ప్రిన్సిపాల్ విమలా దేవి



అకాడమీ ఇన్చార్జి నరేష్ క్యాంపస్ ఇన్చార్జి సందీప్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు భవ్యశ్రీ కి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా భవ్యశ్రీ కి గైడ్ టీచర్స్ గా వ్యవహరించిన నాగలక్ష్మి వాణి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు నివ్వాలి






వ్యవస్థాపక అధ్యక్షులు. బి వెంకటేశ్వరరావు

**షణ్ముఖ వెలుగు భద్రాచలం టౌన్ ప్రతినిధి జూన్ 23** గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తగిన గుర్తింపు కల్పించాలని ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు సహకరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు (బి.వి.ఆర్ )ఖమ్మం జిల్లా కార్యదర్శి వి వీరా చారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి వెంకట్రావు ప్రధాన కార్యదర్శి నటరాజ్ ఉపాధ్యక్షులు కాటా సత్యం అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి విఆర్ ప్రసంగిస్తూ గ్రామీణ వైద్యులు రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని ప్రభుత్వం తగిన గుర్తింపు నిచ్చి ప్రోత్సహించకపోవడం సరైంది కాదన్నారు. గ్రామీణ వైద్యులపై నిత్యం దాడులు జరుగుతుండడం వలన గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రతి గ్రామీణ వైద్యులు గత 20 నుండి 30 ఏళ్లుగా అనుభవంతో ప్రజలకు వైద్య సేవలందిస్తూ ప్రజలు అందిస్తున్న సహాయ సహకారాలతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యులను తమ వైద్య సేవలు నిలిపివేయాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామీణ వైద్యులు అందిస్తున్న సేవలపై పునరాలోచన చేసి తక్షణమే గ్రామీణ వైద్యులపై నిర్వహించే దాడులు నిలిపివేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం గ్రామీణ వైద్యులు మండల అధ్యక్షులు కాటా సత్యం మండల కార్యదర్శి ఆర్ వెంకట్ మండల ఉపాధ్యక్షులు చారి కోశాధికారి వెంకన్న మోహన్ మేరీ లక్ష్మి సాయి కృష్ణ సాయి వాజేడు వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం, కరకగూడెం బయ్యారం అశ్వాపురం పినపాక బూర్గంపాడు మండలాల ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామీణ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు

# రెండు లక్షల రైతు రుణమాఫీ పై సంబరాలు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూన్ 23** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ పై ఆమోదం పొందడం తో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తాలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ రైతులు ఆనందోత్సాహాలతో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ల ఫ్లెక్సీ ఫోటోలకు పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు . అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉంటూ ఏక మొత్తంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం దేశంలో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా ఇక్కడ అమలు చేయడం చాలా ఆనందంగా ఉందని రుణ మాఫీ సందర్భంగా రైతుల తరపున కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ముఖ్యమంత్రి కి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి మాజీ జడ్పిటిసి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జలపతి రెడ్డి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి తుమ్మనపల్లి రాంప్రసాద్ జెట్టి లక్ష్మణ్ సోమిరెడ్డి శివ నరేష్ ప్రసాద్ రాజ శేఖర్ షేక్



మహ్మద్ బుర్ర మహేందర్ గౌడ్ ముఖీమ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# కల్తీ మద్యం కుట్ర బీజేపీ పనే

**చెన్నై:** తమిళనాడులోని కల్లకురిచి జిల్లాలో 50 మందికిపైగా మరణించిన కల్తీ మద్యం విషాదానికి బీజేపీ కారణమని అధికార డీఎంకే పార్టీ విమర్శించింది. తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై దీనికి కుట్ర పన్నారని డీఎంకే ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఆర్ఎస్ భారతి ఆరోపించారు. కల్తీ మద్యం తయారీకి ఉపయోగించిన మిథనాల్‌ను బీజేపీ కూటమి పాలిత రాష్ట్రమైన పుదుచ్చేరి నుంచి సేకరించారని అన్నారు. డీఎంకే నేత ఆర్ఎస్ భారతి మీడియాతో మాట్లాడారు. కల్తీ మద్యం మరణాలకు బాధ్యత వహించి సీఎం స్టాలిన్ రాజీనామా చేయాలన్న అన్నామలై డిమాండ్‌పై ఆయన స్పందించారు. 'ఎవరైనా రాజీనామా చేయాల్సి వస్తే, అది బీజేపీ మంత్రులు, పుదుచ్చేరి సీఎం. ముడిసరుకు అక్కడి



నుంచి వచ్చిందని పోలీసులు చెబుతున్నారు. కల్తీ మద్యానికి బీజేపీనే బాధ్యత వహించాలి. వారే ఈ పని చేశారు. అన్నామలై చేసిన ప్రణాళికాబద్ధమైన కుట్ర ఇది. ఎన్నికలకు ముందు జరిగిందా అనే సందేహం ఉంది' అని అన్నారు. కాగా, గతంలో జరిగిన ఇలాంటి సంఘటనలకు బీజేపీ నేతలు, మంత్రులు బాధ్యత వహించారా? అని డీఎంకే నేత ఆర్ఎస్ భారతి నిలదీశారు. 'డార్జిలింగ్ రైలు ప్రమాదం తర్వాత రైల్వే మంత్రి రాజీనామా చేశారా? నీట్ కుట్రలకు కేంద్ర మంత్రి రాజీనామా చేశారా? 2009లో కల్తీ మద్యం తాగి 137 మంది చనిపోతే నరేంద్ర మోదీ రాజీనామా చేశారా?' అని ప్రశ్నించారు. కల్తీ మద్యం సంఘటనకు సంబంధించి అన్నామలై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు.

## ఐలాపూర్ లో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల రూరల్ ప్రతినిధి జూన్ 23** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ అయిలాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు నిర్వహించారు ఐదు సంవత్సరాల కు ఒకసారి జరుపునే ఈ బోనాల పండుగ సందర్భంగా పెద్దమ్మ తల్లి భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రానవేని సురేష్ ఉపాధ్యక్షుడు రాజేందర్ చీకటి మల్లయ్య రానవేని రాజేష్ రేగుల గంగారెడ్డి వెంకట్ రెడ్డి రాజు పాల్గొన్నారు

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన రావు పద్మ




**షణ్ముఖ వెలుగు పరకాల టౌన్ ప్రతినిధి జూన్ 23** బలిదాన్ దివస్ సందర్భంగా ఆదివారం రోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోనీ బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి రాష్ట్ర నాయకులు జిల్లా పదాధికారులు జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు వివిధ మోర్చా ల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఏజెంట్ల సమావేశంలో పాల్గొన్న యోగా గురువు కొలుగూరి రాజేశ్వర్ రావు



**షణ్ముఖ వెలుగు పరకాల టౌన్ ప్రతినిధి జూన్ 23** పరకాల పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో ఆదివారం రోజు సాయంత్రం యోగ గురువు కొలుగూరి రాజేశ్వరరావు యోగా ఏజెంట్ల జనరల్ బాడీ సమావేశానికి హాజరై మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యత గురించి ఏజెంట్లకు వివరించారు యోగా చేయడం వల్ల ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఎక్కువ కాలం జీవించడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా యోగా గురువైన కొలుగూరి రాజేశ్వర్ రావు ను ఏజెంట్లు సన్మానించారు

## మంచిర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సిద్ధం జనార్ధన్ కు సన్మానం



**షణ్ముఖ వెలుగు చెన్నూర్ ప్రతినిధి జూన్ 23** మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా నియమితులైన మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమ మహోత్సవం లో మంచిర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మందమర్రి పట్టణానికి చెందిన సిద్ధం జనార్ధన్ నియామకం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి రుణపడి ఉంటా అని నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తా అని అన్నారు. తదనంతరం మంచిర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన సిద్ధం జనార్దన్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీకాంత్ మందమర్రి యువజన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి నయన్ మనోజ్ సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి సిఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏ నిరంజన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూన్ 23** ఇటీవలి బదిలీల ప్రక్రియ లో భాగంగా మెట్ పల్లి సిఐ గా నియమితులైన ఎ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి సీఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు

## మెట్ పల్లి పాత బస్టాండ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జూన్ 23** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పాత బస్టాండ్ వద్ద ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు అందులో భాగంగా ఏడుగురు పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి వారి ఏడు వాహనాలు సీజ్ చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రైవేటు బడుల ఫీజులం

- పిల్లల అధిక స్కూల్ ఫీజులతో తల్లిదండ్రులు అవస్థలు
- భారీగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులు.. ఖర్చులు ఇలా..!
- జోరుగా ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ అడ్మిషన్లు
- ఫీజుల వివరాలు నోటీసు
- బోర్డుల్లో కనిపించని వైనం
- తరగతుల వారీగా భారీగా పెంపు
- విద్యా సామగ్రి యూనిఫాం...
- ఎక్స్‌ట్రా యాక్టివిటీస్ పేరుతో వసూళ్లు
- శిక్షణ పొందిన ఉపాధ్యాయులు... వసతులు కరువు
- ఎక్కడా అమలు కాని విద్యా హక్కు చట్టం
- పాఠశాలల అర్హతపై తల్లిదండ్రుల్లో కొరవడిన అవగాహన
- మార్కాపురం ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 23)

బడులు తెరుచుకోవడానికి ముందు నుంచే ఓ వైపు స్కూల్ ఫీజులు, మరోవైపు పుస్తకాల దందా కొనసాగుతోంది. ప్రైవేటు పాఠశాలలు దోపిడీకి తెర తీశాయి. చాలా పాఠశాలలు విద్యను సేవగా అందిస్తుండగా కొందరు మాత్రం ఈ ముసుగులో సిండికేట్‌గా ఏర్పడి ఏటా ఫీజులను అమాంతం పెంచేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఫీజులు భారీగా పెంచేశారు. స్కూల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం పేరుతో సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో రుసుములు ఆకాశాన్నంటుతున్నాయి. వీటిలో ప్లేస్కూల్, ఎల్కేజీ, యూకేజీ, రూ.18000వేలుతో మొదలైన మొదటి తరగతి నుంచి 8,9,10 తరగతి వరకు..50వేల నుంచి 70 వేలు డొనేషన్లు, వసూలు చేస్తున్నారు. యాజమాన్యాలు తరగతులు వారీగా ఎంత ఫీజు తీసుకుంటున్నారో పాఠశాలలోని నోటిస్ ఫోటోలు పొందుపరిచి ఉండాలి. కానీ ఏ పాఠశాలలో కూడా ఫీజులు చాటు కనిపించడం లేదు. అభివృద్ధి ఛార్జీలు, రుసుములతో పాటు పుస్తకాలు, దుస్తులు, రూ.2000 బూట్లు 500, బెల్టుల 300 పేరిట ఒక్కటోవ తరగతి రూ.4000 నుంచి మెదలు పదో తరగతికి రూ.12000 వరకు బుక్స్ పేరుతో వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రుల జేబులకు భారీగా చిల్లులు పెడుతున్నాయి. తమ పాఠశాలకు ఉన్న డిమాండ్ను బట్టి ఫీజులను ఇష్టారాజ్యంగా పెంచుతున్నాయి. ప్రభుత్వపరంగా రుసుముల నియంత్రణ లేకపోవడం వాటికి అనువుగా మారింది. వీటిని బయట కొనుగోలు చేస్తామని తల్లిదండ్రులు వేడుకుంటున్నా సమ్మె మీరా అంటున్నాయి. అంటున్నాయి. తాము ప్రత్యేకంగా చేయించామని, తమ పాఠశాల ఉన్నందువల్ల ఇక్కడే కొనాలని కరాఖండిగా చెబుతున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతా ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి.పుస్తకాలను సైతం బయటి మార్కెట్లో కొనడానికి ఒప్పుకోవడం లేదు. తాము చెప్పిన ముద్రణా సంస్థల పుస్తకాలనే కొనాలంటున్నాయి. కొందరు (తరువాయి 4లో...)

# అన్ని విధాలా శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 23)

దక్షిణ సింహాచలంగా పేరు గాంచిన సింగరాయకొండలోని శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. బ్రహ్మోత్సవాలు జరుగుతున్న ఈ ఆలయానికి ఆదివారం మంత్రి విచ్చేశారు. ఆలయ పాలకమండలి చైర్మన్ మాధవ రావు, కార్య నిర్వహణ అధికారి కృష్ణవేణి, పురోహితులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి కల్యాణోత్సవంలో మంత్రి పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం





ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నట్లు చెప్పారు. ఎంతో చారిత్రక విశిష్టత కలిగిన ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. బ్రహ్మోత్సవాలలో స్వామివారి కల్యాణాన్ని వీక్షించడంలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దృష్ట్యా భవిష్యత్తులో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కళ్యాణ వేదికను అభివృద్ధి చేయడంతో పాటు క్యూ లైన్లలో కూడా అవసరమైన మార్పులు చేయాలని అధికారులకు చెప్పామన్నారు. ఈ విషయంలో దాతలు కూడా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం జరుగుమల్లి మండలం దావగూడూరులోని శ్రీచెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో కూడా ఆయన పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి డి.రజనీకుమారి, అర్చకులు మంత్రికి

4



# వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు

### సీఐడీ విచారణతో బిగిస్తున్న ఉచ్చు

### వందల కోట్లను దిగమింగిన వైసీపీ నేతలు

### అన్ని తానై వ్యవహరించిన వైసీపీ చోటా నేత

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 23)

నెల్లూరు జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా వందల కోట్ల రూపాయల క్వార్జ్‌ను కొల్లగొట్టిన వైసీపీ నేతల గుండెల్లో నేడు రైళ్లు పరిగెత్తుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అక్రమార్కులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. గూడూరు, సైదాపురం, పొదలకూరు, రాపూరుతో పాటు పలు మండలాల్లో పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా అప్పటి అధికార పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు క్వార్జిని కొల్లగట్టి వందల కోట్లను అర్జించారు. దీనిపై ప్రస్తుతం సిఐడి ఎంక్వైరీ కి రంగం సిద్ధం కావడంతో ప్రస్తుతం వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారు. తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తమ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేదని వారు మొదట భావించారు. కాని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తలకిందులైంది. సిఐడి విచారణతో వైసిపి నేతల చుట్టూ ఉచ్చు బిగియనుంది. గత ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో (తరువాయి 4లో...)

# వైపాలెం నియోజకవర్గం అభివృద్ధి చెందేనా..?

## అభివృద్ధికి ఆమడదూరంలో వైపాలెం నియోజకవర్గం




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 23)

కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజల్లో కోటి ఆశలు రేకెత్తుతున్నాయి. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రభుత్వం అందించి పప్పు బెల్లాంలాంటి సంక్షేమ పథకాలు తప్ప శాశ్వత అభివృద్ధి జరగలేదు. రైతులు, నిరుద్యోగులు, పేదలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతులు కొందరు వ్యవసాయం చేయడమే మానుకున్నారు. నిరద్యోగులు ఉద్యోగ బాట వెతుక్కుంటూ సుదూర ప్రాంతాలకు వెళ్లారు. కూలీలు వలసల పైనే ఆధార పడ్డారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వంలోనైనా తమ బతుకులు మారుతాయని ఆశతో ఎదురు చూస్తున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో అభివద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న (తరువాయి 4లో...)



# ప్రైవేటు బడుల ఫీజులం

అప్పులు చేసి మరీ పిల్లల ఫీజులు చెల్లిస్తున్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తా పబ్బం కడుక్కుం టున్నాయేగాని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయటం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శనలు వినిపిస్తున్నాయి.

**తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన విషయాలు..**

పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించే ముందు తల్లిదండ్రులు ఆకర్షణీయ ప్రరటనలు చూసి మోసపోవద్దు, చేర్పించే పాఠశాలకు అసలు ప్రభుత్వ గుర్తింపు ఉందా..? లేదా..? అనేవి తొలుత విచారించుకోవాలి పాఠశాల భవనం నాణ్యతపై ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించి దారి జీ ప్లస్ 1 భవనాలు ఉంటే అగ్నిమాపక పరికరాలు, ఏదైనా ప్రమాదం వాటిల్లితే తక్షణమే మంటలు ఆర్పే పూర్తి స్థాయి వ్యవస్థ ఉండాలి. మరుగుదొడ్లు, నీటి సదుపాయం, మౌలిక సదుపా యాలను తప్పనిసరిగా చూసుకోవాలి. ప్రాథమిక, స్మృత స్థాయిలో 220 నుంచి 10 మందికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నారా లేదా తెలుసుకోవాలి. ఉన్నత పాఠశాలలో అయితే సబ్జెక్టు వారీగా ఒకరి చొప్పున ఉపాధ్యాయులు ఉన్నారా లేదా విద్యార్థులు శారీరక మానసిక ఉన్న రాలేదా గ్రహించాలి. అన్ని సబ్జెక్టులకు బోధన కలిగిన ఉపాధ్యాయుని ఎంచుకోవాలి..

**నిబంధనలు ఇలా..**

విద్యా హక్కు చట్టంలో భాగంగా పేద విద్యార్థులకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయించాలి కానీ, ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. యాజమాన్యాలు విద్యార్థులకు సరిపడా గదులు, వసతులు కల్పించాలి. పాఠశాల భవనాల నిర్మాణ నాణ్యత ధ్రువీకరణ పత్రం ఉండాలి. విద్యార్థుల మానసిర ఎదుగుదలకు ఆట స్థలం, లైబ్రరీ, ప్రహస్, అగ్నిమాపక శాఖ పొందాలి. తాగునీటి వసతి, ప్రధమ చికిత్స సౌకర్యం. కంప్యూటర్ గది, మరుగు దొర్లు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం బీఎన్, డీఎస్ చేసిన ఉపాధ్యాయులతోనే బోధన చేయించాలి. పిల్లలు స్కూల్ బయట రోడ్డు దాటడానికి సౌకర్యం కల్పించాలి. ఫీజులు వివరాలు స్పష్టంగా పాఠశాల నోటీస్ బోర్డులో అతికించాలి. ప్రభుత్వ పుస్తకాలతోనే భోదన సాగించాలి. ఒక గదిలో 40 మంది విద్యార్థులు వాటికీ మరో సిక్షన్ కోసం బలాగే ప్రీ ప్రైమరీ నిర్వహణకు అనుమతులు తీసుకోవాలి.

# వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు

అధికార పార్టీ చోటా నేతగా క్వార్జను యధేచ్ఛగా దోచుకున్నారు. సిఐడి విచారణతో తమ అవినీతి బయటపడితే మొత్తం ఇప్పటి వరకు దిగమింగిన కోట్ల రూపాయలను పెనాల్టీ రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. నెల్లూరు నగరానికి చెందిన ఓ చోటా నేతకు క్వార్జ్ అక్రమ రవాణాకు సంబంధించి ఉచ్చు దాదాపుగా బిగిసుకోనుంది. సిఐడి విచారణ పూర్తయితే ఈ కుంభకోణంలో ఎంతమంది వైసీపీ నేతలు ఉన్నారు. ఎన్ని వందల కోట్లకు క్వార్జి తరలిపోయిందన్న వివరాలు బయటకు రానున్నాయి. నెల్లూరులో సిఐడి విచారణ సంచలనంగా మారనుంది.

# అన్ని విధాలా శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి









పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలను స్వామివారికి మంత్రి సమర్పించి కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం తిరునాళ్లు జరుగుతున్న కామేపల్లిలోని శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయాన్ని కూడా మంత్రి సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంట పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.













# మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

## అక్రమాలపై దర్యాప్తు జరపాలి
## జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

గత ఐదేళ్ల కాలంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ నెల 23వ తేదీన ఒంగోలు పట్టణంలోని రంగా భవన్ లో ప్రకాశం జిల్లాలో అక్రమాలు అవకతవకలపై జరిగిన మీడియా సమావేశంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తోపాటు ఒంగోలు సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు, రిటైర్డ్ అడిషనల్ యస్.పి సుంకర సాయిబాబు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెల్ల సుబ్బారావు, సుపరిపాలన వేదిక ఉపాధ్యక్షులు డాక్టర్ కంచర్ల సుబ్బారావు, ప్రముఖ అడ్వకేట్ ఎన్.దేవ కుమారి తదితరులు ప్రసంగించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ బాలినేని శ్రీనివాస రెడ్డి అనుచరులు భూకబ్జాలు చేస్తూ దొంగ రిజిస్ట్రేషన్‌లతో ఒంగోలు పట్టణాన్ని భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. వీటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ కోసం 90 కోట్లు కేటాయించిన టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టరు మధ్యలోనే ఆ పని నిలిపి వేశారని, నిర్మించిన సైడ్ వాల్స్ వర్షాలకు కూలిపో యాయని తెలిపారు. పోతురాజు కాలువ అవకతవకల పై లోకయుక్త లో కేసు నమోదు అయ్యి విచారణ జరుగుతుందన్నారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి బంధువు నిర్మిస్తున్న విల్లాల లెవలింగ్ కోసం అక్రమంగా కోట్లాది రూపాయల గ్రావెల్ తరలించటం,విల్లాల నిర్మాణ స్థలంలో వాగు పోరంబోకును కలుపుకోవటం పై దర్యాప్తు జరగాలన్నారు. ఇసుక, మట్టి, గ్రానైట్ అక్రమ తవ్వకాలపై భారీ ఎత్తున అవినీతి జరిగిందన్నారు. గత రెండు దశాబ్దాల కాలంగా ఒక్క భారీ పరిశ్రమ ప్రకాశం జిల్లాకు రాలేదని బాలినేని శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా పేకాట, బెట్టింగ్ లాంటి వ్యసనాలకు లోనై రాజకీయాలను భ్రష్టు పట్టించారన్నారు. ఒంగోలు పట్టణ నీటి సరఫరా కోసం మూడు సంవత్సరాల క్రితం 335 కోట్లు కేటాయించినా నేటికీ వినియోగనికి రాలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ నేటికీ పూర్తి కాలేదని దాదాపు పదివేల మంది నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టులో గేట్లు కొట్టుకుపోతే వాటిని సైతం నేటికీ పునరుద్ధరిం చలేదన్నారు. 80 శాతం పైగా పూర్తి అయిన టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. ఒంగోలు నగరానికి దూరంగా 450 ఎకరాలు మార్కెట్ ధర కన్నా రెట్టింపు ధరలతో కొనుగోలు చేసి హడావుడిగా 25 వేల పట్టాలు ఇచ్చారని ఇందులో 50 కోట్ల రూపాయలు చట్టబద్ధ దోపిడీ జరిగిందన్నారు. సుపరిపాలన ఉపాధ్యక్షులు డాక్టర్ కంచర్ల సుబ్బారావు ప్రసంగిస్తూ కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతామని ఎన్నికల సందర్భంగా నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. తద్వారా రామాయ పట్నంలో ఓడరేవు ప్రకాశం జిల్లాలోకి రావటం వలన పరిశ్రమలు వచ్చి ఉపాధి లభిస్తుందని, దోనకొండ పారిశ్రామిక నడవ మరియు కనిగిరి పారిశ్రామిక వాడ కేంద్ర ప్రభుత్వం ద్వారా త్వరగా అమలు లోకి తీసుకుని వచ్చి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ జిల్లాలో వెటర్నరీ కాలేజీ, అగ్రికల్చర్ కాలేజి లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు ప్రసంగిస్తూ 136 సంవత్సరాల చరిత్ర గల ఒంగోలు మున్సిపాలిటీ 25 సంవత్సరాల కార్పొరేషన్ నేడు నీటి సమస్య, రోడ్ల సమస్యలతో సతమతమవుతున్నదని అన్నారు. జిల్లా విభజన సందర్భంగా సంతనూతలపాడును ప్రకాశం జిల్లాలోకి పోరాట ఫలితంగా పొందగలిగినామని అద్దంకిని కూడా చేర్చి మార్కాపురం ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలు నగరంలో మాస్టర్ ప్లాన్ ను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. రిటైర్డ్ అడిషనల్ యస్.పి సుంకర సాయిబాబు ప్రసంగిస్తూ ఇటీవల బాలిక అత్యాచారానికి అనంతరం హత్యకు గురైన రెండు రోజుల్లోనే దోషులను పట్టుకోవడం నూతన ప్రభుత్వ నిజాయితీకి నిదర్శనం అన్నారు. ప్రకాశం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ న్యాయవాది ఎన్. దేవ కుమారి ప్రసంగిస్తూ ఒంగోలు కార్పొరేషన్ నగర ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక పన్నులు వసూలు చేస్తూ తక్కువ సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు. ఒంగోలు పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రకాశం జిల్లా కరువు జిల్లాగా మారి వలసల కేంద్రంగా రూపొందిందని, పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే వలసలను నివారించగలుగుతామని అన్నారు. గత పాలకులు అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని, నేటి పాలకులు అభివృద్ధి పాలన చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# వైపాలెం నియోజకవర్గం అభివృద్ధి చెందేనా..?






చందంగా ఉంది. 2009లో యర్రగొండపాలెం ఎస్ సి నియోజకవర్గంగా ఏర్పడింది. ఇది జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో గల నల్లమల అడవికి దగ్గరలో ఉంది. ఇక్కడ అపారమైన ఖనిజ సంపద ఉంది ముగ్గు గనులు అధికంగా ఉన్నాయి. బత్తాయి, బొప్పాయి తదితర వాణిజ్య పంటలు అధికంగా పండుతాయి. ఈ ప్రాంత బత్తాయిలకు దేశంలోనే మంచి పేరు ఉంది. అటవీ ప్రాంతంలో అపారమైన వనరులు ఉన్నాయి. అయినప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంది. 2019లో వైసిపి తరపున ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పని చేసిన ఆదిమూలపు సురేష్ ఈ నియోజకవర్గాన్ని గురించి పట్టించుకోలేదు. ఫలితంగా ప్రజల పేదరికం, దారిద్ర్యం మాత్రం మారడం లేదు. ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకుని పక్క రాష్ట్రానికి వలసలు తప్పడం లేదు. నియోజకవర్గ పరిధిలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల మండలాలు నల్లమల అడవికి ఆనుకొని ఉన్నాయి. ఈ మండలాల పరిధిలోని నల్లమల అడవిలో ముగ్గు గనులు, వనరులు పుష్కలంగా ఉన్నాయి. ముగ్గు గనులను అభివృద్ధిలోకి తీసుకొచ్చిన దాఖలాలు లేవు. ఇక్కడి ముగ్గు రాయి అంతా రహస్యంగా కడప ప్రాంతానికి తరలుతోంది. ముగ్గు గనులను ఏర్పాటు చేస్తే సుమారు మూడు వేల మందికి ఉపాధి లభిస్తోంది. ఇప్పటి వరకు దాని గురించి పట్టించుకున్న వారే లేరు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో బత్తాయి, బొప్పాయి తదితర వాణిజ్య పంటలు పుష్కలంగా పండుతున్నాయి. ఈ ప్రాంతా బత్తాయి, బొప్పాయి ఇతర రాష్ట్రాలకు సైతం ఎగుమతులు అవుతున్నాయి. ఈ ప్రాంతంలో పండిన బత్తాయిలో పోషక విలువలు పుష్కలంగా ఉంటాయని దేశంలోనే మంచి పేరు ఉంది. ఈ ప్రాంతంలో పండిన పంటలను దృష్టిలో పెట్టుకొని జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు చేసింది. పట్టించుకున్న దాఖలాలు లేవు. జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే మరో మూడు వేల మందికి ఉపాధి కలుగనుంది. రైతులకు సైతం రాబడి పెరిగే అవకాశం ఉంది.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మాయం**

గత టిడిపి ప్రభుత్వ హయాంలో త్రిపురాంతకం మండలం గణపవరం ప్రాంతానికి ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేసింది. ఈ యూనిట్ నెలకొల్పితే సుమారు 3500 మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా ఉపాధి కలగడంతో పాటు మరో 3500 మంది రైతులకు పరోక్షంగా ఆదాయం వచ్చేది. మంజూరైన యూనిట్ను స్థానిక నేతలు ఏర్పాటు చేయకుండా అశ్రద్ధ చేయడంతో రాజకీయం ఉపయోగించి కొందరు ఆ యూనిట్ను అద్దంకికి తరలించారు. దీంతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కరువైంది. మరో యూనిట్ను నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ కూడా నీటి మూటగానే మారింది. వెలిగొండ ప్రాజెక్టు తీగలేరు కాలువ ద్వారా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని 64 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండానే అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రెండు టన్నెల్లను జాతికి అంకితం చేశారు. తీగలేరు కాలువ మరమ్మతులకు గురైంది. టి-5 కాలువ నిర్మాణం పూర్తయితే పుల్లలచెరువు మండలంలో 11,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇది కూడా కాగితాలకే పరిమితమైంది. వెంకటాద్రిపాలెం సమీపంలోని కోటగట్ల చెరువు హామీగానే మిగిలింది. నియోజకవర్గ పరిధిలో 76 చెరువులు ఉన్నాయి. అవి మరమ్మతులకు గురి కావడంతో వర్షాకాలంలోనూ చుక్క నీరు నిలవడం లేదు. ఆయకట్టు భూములన్నీ బీడు భూములుగా మారుతున్నాయి. పాలకులు మారుతున్నా ఈప్రాంత ప్రజలకు ఉపాధి కోసం వలసలు తప్పడం లేదు. పది మందికి ఉపాధి కల్పించే పరిశ్రమ ఏదీ లేకపోవడంతో వలసలు అధికంగా ఉంటున్నాయి. గత్యంతరం లేక ప్రతియేటా 25 వేల మంది వలసబాట పడుతున్నారు. బతుకుదెరువు వెతుక్కుంటూ ఇతర రాష్ట్రాలకు సైతం వెళుతున్నారు. ఎక్కువగా వెనుకబడిన వర్గాల వారే వలసబాట పడుతున్నారు.

**కొత్త ప్రభుత్వంపై ఆశలు**
**అచ్యుతరావు, పుల్లలచెరువు**

యర్రగొండపాలెం గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. వలసలు అధికమయ్యాయి. రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగం పెరిగిపోతుంది. అభివృద్ధి కావాల్సిన అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనేనైనా ఉన్న వనరులను సద్వినియోగం చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని ఆశగా ఉన్నాం.

**పరిశ్రమలు ఏర్పాటు చేయాలి**
**సుబ్బారావు, యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం నియోజక వర్గంలో ముగ్గు గనులు ఉన్నాయి. బత్తాయి, బొప్పాయి తదితర వాణిజ్య పంటలు విస్తారంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో ముగ్గు పరిశ్రమ, జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేయడం తద్వారా నిరుద్యోగులు, పేదలకు ఉపాధి దొరుకుతుంది. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారు.

# ఘనంగా జనసంఘ్ వ్యవస్థాపకులు

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

## వాడవాడలా దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నేతృత్వంలో ఒంగోలు అసెంబ్లీ పరిధిలో జిల్లా కార్యాలయంలో దేశ సమగ్రత కోసం బలిదానం కాబడిన డాక్టరు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అందులో భాగంగా శివా రెడ్డి ఆధ్వర్యంలో డాక్టరు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, పూలు చల్లుతూ ఘనంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు నడుమ డాక్టరు శ్యాంప్రసాద్ ముఖర్జీ హమర్ రహే, బీజేపీ జిందాబాద్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ డాక్టరు ముఖర్జీ గారు కలకత్తాలో 1901 జులై 6న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన డాక్టరు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయవాది నేతలలో ప్రముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడిగా ఉన్న ముఖర్జీ హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. ముఖర్జీ దేశంలో అనేక హిందూ మహాసభలు నిర్వహించి, దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా ముఖర్జీ స్థానం పొందాడు. ముఖర్జీ గారు మహెూన్నత దేశభక్తుడు, జాతీయవాది, విద్యావంతుడు, దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ. ఇప్పటి భారతీయ జనతా పార్టీకి మూల పురుషులు. ఆయన కన్న కలను ఇప్పటి కేంద్ర శ్రీ నరేంద్రమోదీ గారి ప్రభుత్వం సాకారం చేసిందని, దేశం కోసం జూన్ 23, 1953న కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని వ్యతిరేకిస్తూ అనుమతి లేకుండా కాశ్మీర్ లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించి అరెస్టు చేశారు. నిర్బంధంలో ఉన్న సమయంలో అతను అనుమానాస్పద పరిస్థితులలో తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులని, ఆయన దేశం కోసం చేసిన సేవలను శివారెడ్డి కొనియాడారు. ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవీ



కృష్ణారెడ్డి, బొద్దులూరి ఆంజనేయులు, పేముల మోజీ, అజయ్ బీజేపీ సీనియర్ నాయకులు , మహిళా మోర్చా నాయకురాళ్ళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి ట్యాంకర్‌ను ప్రారంభించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 23)** మండలంలోని కుంచేపల్లి గ్రామంలో నీటి కోసం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రజల కష్టాలను తెలుసుకున్న సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ సూచనలతో తన స్వంత ఖర్చులతో ప్రజల కోసం పేరం చిన్న గోవిందరెడ్డి బాదం యోగిరెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకర్‌ను ఆదివారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని నీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేసిన పేరం చిన్న గోవిందరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

# మాజీమంత్రులు ఆదాల, కాకాని భేటీ





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 23)**

నెల్లూరు రూరల్, సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు, మాజీ మంత్రులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డు సెంటర్లోని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో ఆదివారం మాజీ పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు అగ్ర నాయకులు జిల్లాలో పార్టీకి తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు, ఎన్నికల ఫలితాల అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, సానుభూతిపరులపై అధికార పార్టీ వాళ్ళు చేస్తున్న హింసాత్మక దాడుల నేపథ్యంలో కార్యకర్తలకు అండగా ఉండేందుకు, నాయకులకు భరోసా కల్పించేందుకు, తీవ్ర భయాందోళనకు గురవుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు అన్నివిధాలా అండగా ఉండేందుకు అవసరమైన కార్యకలాపాలను జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నాయకుల సమిష్టి సహకారంతో ముందుకు వెళ్లేందుకు ఏ విధమైన ప్రణాళికలో రూపొందించాలో ఈ సందర్భంగా కూలంకుశంగా చర్చించినట్లు సమాచారం. జిల్లాలో ఏ ఒక్క వైసీపీ కార్యకర్త, నాయకులు, ప్రజా ప్రతినిధులకు ఇబ్బంది కలిగినా, నష్టం వచ్చిన అన్ని విధాలా ఆదుకునేందుకు జిల్లా నాయకత్వం సిద్ధంగా ఉండేలా ఏ విధమైన చర్యలు చేపట్టాలో ఈ భేటీలో చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి హరిచంద్రరెడ్డి, కొండ సాయిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, సిహెచ్ సూరిబాబు, బోయిల్ల ఆదిరెడ్డి, అక్కి చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

## కమిషనర్ వికాస్ మర్మత్




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 23)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమీషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. ఈ నెల 24వ తేదీ సోమవారం నాడు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్లో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

# తర్లపాడులో విజయోత్సవ ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 23)**



మండల కేంద్రమైన తర్లుపాడులోని తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా యూత్ నాయకులు విజయోత్సవ ర్యాలీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి కుమారుడు రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామ పురవీధులలో డీజేలతో ప్రజాచైతన్ కొలిపే పాటలతో, నినాదాలతో జై కొట్టుకుంటూ, ప్రజలకు అభివాదం చేసుకుంటూ ర్యాలీ ఘనంగా కొనసాగింది. ఈ ర్యాలీలో టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, కే కాశీశ్వర రెడ్డి, మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు టి వెలుగొండ రెడ్డి,టౌన్ టిడిపి అధ్యక్షుడు జి.సుబ్బయ్య, మండల యూత్ నాయకుడు ఎం.వెంకట్, ఎస్ కే ఖాదర్బాషా, ఎస్.కె మహబూబ్బాషా, వనపర్తి నాగేంద్ర, పి.జాన్ బనియన్, జనసేన పార్టీ నాయకుడు వెలుగు కాశిరావు, ఈర్ల శ్రీనివాసులు, గాయం లక్ష్మిరెడ్డి, ఎస్ కే అప్రోజ్,ఎస్.కె ఖాసీం వలి, కే సిహెచ్ శ్రీనివాసులు, ఏ బాలకోటయ్య, జి వెంకటేశ్వర్లు, వి.వెంకటరెడ్డి, ఈర్ల పెద్ద కాశయ్య, బి.వెంకటనారాయణ, బి మూగయ్య, కుందురు చిన్న కాశిరెడ్డి, జి నరసింహా, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జులై 7న వరంగల్‌లో మాదిగల ఆత్మగౌరవ కవాతు



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 23)**

ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హలో మాదిగ చలో వరంగల్ అనే నినాదంతో జులై7న వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయడం కోసం మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు హెచ్ఎం పాడు మండలం మంగంపల్లి గ్రామంలో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ రావి నూతల కోటయ్య మాదిగ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు జుటికే రామయ్య మాదిగ వెలిగండ్ల మండలం ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట రాజు మాదిగ , హెచ్ఎంపాడు మండల అధ్యక్షుల రావినూతల బాలయ్య మాదిగ, వికలాంగుల అధ్యక్షుడు పరిచిపోగు రోశయ్య మాదిగ, కుమ్మరి కుంట రమేష్ మాదిగ, పరిష పోగు రమేష్ మాదిగలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

## ప్రకాశం జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకాశం జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ మాట్లాడుతూ చీరాల మండలం ఈపురుపాలెంలో సుచరిత అనే మహిళపై ఆమె బహిర్భూమికి వెళ్ళగా ముగ్గురు యువకులు ఆమెను పొదల్లోకి తీసుకుని వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం జరిగినది. ఆ కుటుంబానికి తెలుగు మహిళల తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సంఘటన జరిగిన వెంటనేమన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి రాగా హెూం మినిస్టర్ అనిత వెంటనే స్పందించి ఆ ప్రదేశమునకు వెళ్లి నిందితులను 48 గంటల్లోనే పట్టుకోవాలని పోలీసులకు ఆదేశించారు. ఇంకా ముందే నిందితులను 36 గంటల అరెస్ట్ చేయటం జరిగింది. హెూమ్ మినిస్టర్ గా ఆమె బాధ్యత నిర్వహించినందుకు గాను అలాగే గంజాయి డ్రగ్స్ మీద ఉక్కు పాదం మోపే విధంగా మహిళలకు రక్షణగా ఉంటామని మహిళకు రక్షణ తీసుకొస్తామని తెలిపారు. ఆమెకు మహిళల తరపున తెలుగు మహిళలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నిందితులను వెంటనే అరెస్ట్ చేస్తున్నారు మహిళలకు రక్షణ కల్పించడంలో మన ప్రభుత్వం ఇలాంటి చొరవ తీసుకోవడం చాలా సంతోషపడుతున్నాం. గత ప్రభుత్వంలో ఎప్పుడు కూడా ఇలాంటి నింది తులను వెంటనే పట్టుకోవడం అనేది జరగలేదు. దిశా దశ లేని దిశా చట్టాన్ని తీసుకొచ్చి మహిళలను మోసం చేశారు. ఏ ఒక్క మహిళలకు కూడా న్యాయం దొరకలేదని, అది కౌన్సిలింగ్ మాత్రమే ఉపయోగపడిందని అన్నారు. మహిళలు అందరి తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాం. ఎవరైనా నిందితులు తప్పు చేస్తే శిక్ష పడుతుందని భయం కలిగే విధంగా చర్యలు ఉంటాయన్నారు. కాబట్టి నిందితుడు తప్పు చేయటానికి భయపడతాడు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి 10 లక్షలు అందించినందుకు నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి బీరం అరుణారెడ్డి రాష్ట్రతెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి టి.అనంతమ్మ , ఒంగోలు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నిడమానూరి పావని, పాల్గొన్నారు.

# వేడుకలోనైనా.. వేదనలోనైనా ఒకలాగే సాగాలి శిఖరాలదాకా

జ్ఞాన పీఠ్ పురస్కార గ్రహీత, ప్రముఖ కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి పేరు తెలియని తెలుగు వారుండరు. లాలిత్యంతో కూడిన భావ గర్భిత చక్కటి ప్రబోధాత్మక గీతాలను రచించడంలో సినారె సిద్ధహస్తులు. 'విశ్వంభర' కావ్య రచనకు ఆచార్య సి.నారాయణ రెడ్డి ప్రతిష్ఠాత్మక జ్ఞాన పీఠ్ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగులో 'కవి సమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ తరువాత జ్ఞాన పీఠ్ పురస్కారాన్ని అందుకున్న రెండవ కవి డాక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. సి నా రె తరువాత తెలుగులో జ్ఞానపీఠ్ పురస్కారం అందుకున్న ఘనత పాకుడురాళ్ళు రచయిత రావూరి భరద్వాజకి దక్కుతుంది.సినారె పలు చిత్రాలకు అద్భుతమైన గీతాలు అందించారు. "ఆత్మలను పలికించేదే అసలైన భాష" అని తేల్చి చెప్పారు. "బంగారు మనసులు" చిత్రానికి సినారె అందించిన నవ్వుతు నీ ఉండాలి.. మీ నాన్న మది నిండాలి..నిను గన్న తల్లి ఆశలే పండగా 'అనే గీతంలో సినారె' వేడుకలోనైనా..వేదనలోనైనా ఒక లాగ సాగాలి శిఖరాల దాకా అంటూ ఒక పాదంలో కొన్ని కోట్ల జన్మలకు సరిపడే జీవన సందేశాన్ని అందించారు. 'వాక్యం రసాత్మకం కావ్యం' అంటే ఇదే కదా అన్నారు. సినారె రచించిన గీతంలో ఈ ఒక్క పాదం మహా కావ్యంతో సరితూగుతుందని చెప్పేందుకు. బాధల్లో ఉన్నా .. సంతోషాలలో మునిగి తేలుతున్నా మనం మాత్రం లక్ష్య సాధన నుండి వెనుదిరగకూడదనే మహెూన్నత సందేశాన్ని సినారె అందించారు. ఈ గీతం ఒక గొప్ప వ్యక్తిత్వ వికాస పాఠం. జీవన సోపానం. సినారె కవిత్వం మహా మానవతా ప్రబంధమై ప్రతిధ్వనిస్తుంది. లక్ష్య సాధనలో మనలను మునుముందుకు నడిపిస్తూనే ఉంటుందన్నారు.

**(ఎం.వి.ఎస్ శాస్త్రి, ఒంగోలు, 9948409528)**

# ఆర్థిక అవినీతి కన్నా రాజకీయ అవినీతి అత్యంత ప్రమాదకరం

## స్వర్గీయ పూల సుబ్బయ్య వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి ఈశ్వరయ్య




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 23)
దేశంలో అన్ని రంగాలలో అవినీతి విలయతాండవం చేస్తుందని, ఆర్థిక అవినీతి కన్న రాజకీయ పార్టీల నాయకులు అవినీతి అత్యంత ప్రమాదకరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు,స్వర్గీయ పూల సుబ్బయ్య 37 వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఉదయం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు స్వర్గీయ పూల సుబ్బయ్య తాయమ్మ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పూర్తిగా విస్మరించి వేల కోట్ల రూపాయలను వ్యయం చేయడం జరిగిందని ఆందోళన చేశారు. ఒకప్పుడు ఎన్నికల్లో ప్రజలతో మమేకమై ఉండే వ్యక్తులను, పార్టీలను ప్రజలు అసెంబ్లీకి పార్లమెంటుకు ఓటర్లు పంపేవారని ఆయన గుర్తు చేశారు. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేసి కృష్ణా జలాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామ ప్రజలకు ఆర్ఆర్ ప్యాకేజీ కింద తక్షణం నిధులను మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో ముంపు గ్రామ బాధితులకు నష్టపరిహారం అందించకుండా మరోవైపు ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా జాతికి అంకితం చేయడం ఈ ప్రాంత ప్రజలను అవమాన పరచడమేనని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని తీరును విమర్శించారు. నమ్మిన సిద్ధాంతం కోసం, అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసం



సిపిఐ పార్టీలో చేరి తుదిశ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నతమైన నేత స్వర్గీయ పూల సుబ్బయ్య అని ఆయన సేవలను కొనియాడారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఐ నాయకులు పూల సుబ్బయ్య, గుజ్జుల యల్లమందారెడ్డి, రావులపల్లి చెంచయ్యల ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల పలితంగానే నేడు ప్రాజెక్టు రూప కల్పన జరిగిందని ఈశ్వరయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎస్ కె.కాసిమ్,ఏపీ ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య, సిపిఎం నాయకులు గుమ్మా బాల నాగయ్య, పూల సుబ్బయ్య కుమార్తెలు సుభాషిని, సునందిని, ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు ఏలూరి వెంకటరెడ్డి మరియు సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యత్వాలను పెంచడమే ప్రథమ లక్ష్యం

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

నూతన జిల్లా అధ్యక్షుడు యలమందారెడ్డికి ఘన సత్కారం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 23)
మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారీ సమీక్ష సమావేశాన్ని పొదిలిలోని ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ గోశాలలో నిర్వహించారు. ఇప్పటి వరకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులు, సంస్థ డైరెక్టర్‌లు, అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా మానవత సంస్థ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన పొదిలి కన్వీనర్ కె.యళ్ళమందా రెడ్డిని పలువురు ప్రశంసించారు. ఇప్పటి వరకు ఉన్న కమిటీ సంవత్సర కాలం పూర్తి అయినందున నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. త్వరలో నూతన అధ్యక్ష, కార్యదర్శులతో నూతన కమిటీని ఏర్పాటు చేసుకుని, ఇప్పటి వరకు ఉన్న దాదాపు వెయ్యి మంది సభ్యత్వాలను రెట్టింపు చేసుకుని రాష్ట్రంలోనే పొదిలి అగ్రస్థానంలో ఉండేలా చేయాలన్నారు. పేదలకు, అనాథలకు ఇంకా మంచి సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించి మానవతలో సభ్యులుగా చేరాలని కోరారు. అనంతరం సంస్థ అధ్యక్షుడు కల్లం సుబ్బారెడ్డి సభ్యులకు అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, డైరెక్టర్‌లు, అతిథులు పాల్గొన్నారు.

# ఘనంగా గానాల రామమూర్తి వర్ధంతి

పొదిలి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నివాళులు

గానాల సేవలు మరవలేనివి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 23)
పొదిలి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పండిత రావుసాహెబ్ గానాల రామమూర్తి వర్ధంతిని స్థానిక విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామమూర్తి సేవలను గుర్తుచేసుకుంటూ విశ్వబ్రాహ్మణలను ఓ.సి నుంచి బి.సి జాబితాలో చేర్పించేందుకు ఎనలేని కృషి చేశారని, విశ్వబ్రాహ్మణ సామాజిక,ఆర్థిక పురోగతికి ఎంతగానో తొడ్పడ్డారని పొదిలి విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శామంతపూడి నాగేశ్వరరావు అన్నారు. పలువురు విశ్వ బ్రాహ్మణులు గానాల రామమూర్తి చిత్ర పటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ జాతి అభివృద్ధికి అనునిత్యం పోరాడిన రామ్మూర్తి విశ్వబ్రాహ్మణుల మనస్సులో చిరస్థాయిగా నిలిచి పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నుతక్కి నాగేశ్వరరావు, వినుకొండ శ్యామల, మల్లిఖార్జునరావు, చంద్ర, కోటయ్యా, సుర్యం, కళ్యాణ్, బాలరంగాచారి, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో లయన్స్ ఎల్లప్పుడూ ముందడుగే

లైన్స్ క్లబ్ సభ్యులను సత్కరించిన న్యాయమతుల్లా










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)
సామాజిక సేవలో లయన్స్ ఇంటర్నేషనల్ ఎల్లప్పుడు ముందడుగులోనే ఉంటుందని లయన్స్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్ డాక్టర్ షేక్ న్యామతుల్లా భాష పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఈస్ట్ కేబీ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న బ్రిలియంట్ టెక్నాలజీస్ కాన్ఫరెన్స్ హాల్లో లైన్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కాన్ఫరెన్స్‌లో బెస్ట్ జోన్ చైర్మన్, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డ్స ఫంక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ సభ్యులు చేస్తున్న కృషిని కొనియాడారు. తారా తమ్యం బేధం లేకుండా సమాజంలోని అనేక వర్గాల ప్రజలకు మనం అందిస్తున్న సేవలు నేడు ఎంతో మంది నూతన సభ్యులకు స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో సేవలు అందించే వ్యక్తులను రోజురోజుకు పెంపొందించడం ద్వారా పేదరికం రూపుమాపడం లో ప్రభుత్వాలకు లయన్స్ కూడా సహకారం అందిస్తుంది అన్నారు. రీజియన్ పరిధిలోని జోన్ 1చైర్మన్ లయన్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, ఒంగోలు లెజెండరీ సిటిజన్స్, ఒంగోలు సిటిజన్స్, ఒంగోలు కలాం ప్రకాశం, ఒంగోలు వెంకటరమణ, జూన్ 2 చైర్మన్ ఎన్ అనుదీప్, లయన్ చీమకుర్తి గెలాక్సీ, లైన్స్ క్లబ్ చెమకుర్తి ,చీమకుర్తి గెలాక్సీ, ఒంగోలు ఎలైట్ సిటిజెన్స్, జోన్ 3 చైర్మన్ ఎం రామాంజనేయులు లైన్స్ క్లబ్ దర్శి టౌన్, దర్శి, కంభం, కురిచేడు, దర్శి స్నేహ లైన్స్ క్లబ్ మరియు ఒంగోలు సిటిజన్స్ క్లబ్ లయన్ నైనాల రామకృష్ణ ప్రజానీకానికి లైన్స్ క్లబ్ తరపున అందించిన సేవలు కొనియాడారు. అందించిన లైన్స్ క్లబ్ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలో ఉన్న అన్ని లైన్స్ క్లబ్, పి.ఎస్.టి.లు, జోన్ చైర్మన్‌లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్ రావు, శిద్ధ సూర్యప్రకాశ్, నామినేని మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసానినని కలిసిన మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)
ఆదివారం ఉదయం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీలను మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత ఆమె భర్త న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేసి శాలువాలోత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పొదిలి పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాసీం, పీవీ సురేష్ బాబు, కంచర్ల శ్రీనివాసులు ఉన్నారు.

# హోం మంత్రి అనితకు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జూన్ 23)
పర్చూరు నియోజకవర్గానికి హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెను యద్దనపూడి ఎస్ఐ జివి చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

# మాజీ జెడ్పీటీసీ సభ్యుడిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)
అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జె పంగులూరు మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కరి సుబ్బారావును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇతర నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి వైద్యులను అడిగి సుబ్బారావు పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

# ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన చేజర్ల బీజేపీ నేతలు



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 23)
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్‌ను జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆదివారం కలిసారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఆయన నివాసంలో బిజెపి నాయకులు కలిసి శాలువాలతో సన్మానించి పూల బొకేలు అందజేశారు. మంత్రి ఆప్యాయంగా కృష్ణయ్యతో పలకరించి అందరిని పరిచయం చేశారు. జిల్లా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలిసిన వారిలో బిజెపి నాయకులు కుంకు బాలయ్య నాయుడు, గుండాల విజయభాస్కర్ రెడ్డి, అల్లంపాటి నారాయణరెడ్డి , అల్లంపాటి రంగారెడ్డి, తదితరులు కలిసారు.

# ఒలంపిక్ రన్ ప్రారంభం

## జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ గోరంట్ల రవికుమార్






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

ఒలంపిక్ డేని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఒంగోలు మినీ స్టేడియం వరకు చేపట్టిన ఒలంపిక్ రన్‌ను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ గోరంట్ల రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు సుబ్బారావు సారద్యం వహించారు. పలు క్రీడా సంఘాల బాధ్యులు వెలిగించి ఒలంపిక్ పరుగులో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభోత్సవ కార్యక్రమంలో గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఒలంపిక్ రన్ నిర్వహిస్తున్న ఒలంపిక్ అసోసియేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తారని, ప్రభుత్వ సహాయ సహకారాలతో క్రీడాభివృద్ధిని చేస్తానని తెలిపారు. ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడంలో ప్రకాశం జిల్లాలోని అన్ని క్రీడాల సంఘాలతో సమన్వయం చేసుకొని ఉత్తమ క్రీడాకారులను అందిస్తామని పేర్కొన్నారు. ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో అనేక క్రీడా సంఘాలు క్రీడాభివృద్ధికి సహాయ పడుతున్నాయని అన్నారు. జిల్లాలోని 40 క్రీడా సంఘాలు ఈ ఒలంపిక్ డే రన్ లో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుర్ర భాస్కరరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ వనజ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కన్వీనర్ రాజరాజేశ్వరి, కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్లూరి మోహన్రావు, స్కూల్ గేమ్ అసోసియేషన్ కార్యదర్శి సీనయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సిరిగిరి రంగారావు, కోశాధికారి దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్యం పై అలసత్వం వహిస్తే సాహించేది లేదు

### కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 23)**

పారిశుధ్యంపై అలసత్వం వహిస్తే సాహించేదిలేదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 14వ లాడే సాహెబ్ బజారులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించి అక్కడ ప్రజల యొక్క క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకోగా ప్రజలు డ్రైనేజీ కాలువలు మరియు పారిశుధ్యం సమస్య ఉందని చైర్మన్ దృష్టికి తేగా చైర్మన్ వెంటనే శానిటరీ సెక్రటరీ ని మున్సిపల్ కార్మికులను పిలిపించి అపరి శుభ్రమైన ప్రాంతాన్ని పరిశుభ్రంగా చేయాలని అధికారులకు చూచించ్చారు. ఈ ప్రాంతంలో మురుగునీరు సైడ్ కాలువల్లో ఉన్నటువంటి పూడికను తీసి ప్రజలు ఇబ్బంది లేకుండా శుభ్ర పర్చాలని ఆయన తెలిపారు. చైర్మన్‌తో పాటు పవన్ కుమార్ ఆ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో టీడీపీ నాయకుల పూజలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

27వ డివిజన్ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ పప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి పప్పు శ్రీనివాసరావు, క్లస్టర్ వెంకటేష్‌రెడ్డి, జూటూరు కృష్ణ, సీనియర్ నాయకుడు తూము సుబ్బారావు, అబ్జర్వర్ కోటపాటి కాశిరావు, బూతు కన్వీనర్ వాకాటి వెంకటేష్, గండికోట శివ యువ నాయకుడు కొల్లిపల్లి హనీష్, నారాయణ, శివ, కరవాది సాయి, ఎస్‌కె కరీముల్లా, కుడుముల ఇశ్రాయేలు, ఆలేటి సిద్దయ్య, రెహమాన్, డివిజన్‌లో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గోమాతలకు నవధాన్యాల కోసం సాయం చేసిన హబీబుల్లా బేగ్ సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 23)**

పొదిలిలోని దర్శి రోడ్‌లో ఉన్న గోశాలలోని 50 గోవుల పోషణ కోసం హబీబుల్లా సేవా సంస్థ రూ.10,000లు ఆర్థిక సాయం అందజేసింది. ఆదివారం గోశాలలో జరిగిన మానవతా సేవా సంస్థ సమావేశంలో గోశాల అధ్యక్షులు శంకర్‌రావు విజ్ఞప్తి మేరకు స్పందించిన కరిముల్ల బేగ్ ఆర్థిక సాయం ప్రకటించారు. వెంటనే నగదు చెల్లించారు. గోశాల కమిటీ సభ్యులు, మానవతా సేవా సంస్థ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. హబీబుల్లా బేగ్ సేవా సంస్థ పొదిలి పట్టణంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గునుపూడి భాస్కర్, మువ్వల పార్థసారథి, యక్కలి శేషగిరిరావు, పైడిమర్రి తిరుపాలు, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గూడూరి వినోద్, గోశాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూల సుబ్బయ్య వర్ధంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 23)**

పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వెలుగొండ ప్రాజెక్టు ఉద్యమ నేత, కష్ట జీవుల సమస్యల పరిష్కారం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో చేరి తుదిశ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన అమరజీవి పూల సుబ్బయ్య 37వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ కృష్ణ గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ పెద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేశారనా ఈ సభలో సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, వై వెంకట శివయ్య, ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మహిళలను సైతం భయాందోళనకు గురిచేసింది

## నువ్వుకాదా ఆదాల ప్రభాకర్‌రెడ్డి

## టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 23)**



నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ముస్లిం మైనారిటీలు అధికశాతం నివశించే జెండా వీధి ప్రాంతానికి ఏరోజు పోలీసులు రాలేదు. అదే జెండా వీధికి అర్ధరాత్రి పోలీసులను పంపించి ముస్లిం మహిళలను సైతం భయాందోళనకు గురిచేసింది నువ్వుకాదా ఆదాల ప్రభాకర్ రెడ్డి అని టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ అన్నారు. ఆయ్యా ఆదాల ప్రభాకర్ రెడ్డి దేవరపాళెంలో 8 ఎకరాల భూమిలో పేద మధ్య తరగతి ప్రజలు కొనుక్కున్న ఇళ్ళ ప్లాట్లను మీ అనుచరులు అడ్డగించి కబ్జాచేసి కంచవేస్తే, ఆ ప్లాట్లు కొన్న మధ్యతరగతి ప్రజలు మీ దగ్గరికి వస్తే వాళ్ళని హేళన చేసి మాట్లాడి, నీ అనుచరుల చేత ఆ స్థలాన్ని లాక్కుంది నువ్వుకాదా అని టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ అన్నారు. ఆదాల అంటే మోసం. ఆదాల అంటే నయవంచన. ఆదాల అంటే దగా అన్నారు. ఆదాల అంటే నమ్మినవారిని నట్టేట ముంచడం. ఆదాల అంటే పెద్ద మనిషి ముసుగువేసుకున్న నీచుడు అని టీడీపీ నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికలయిన 24 గంటల్లో పెట్టేబేడ సర్దుకొని హైదరాబాద్ వెళ్ళిపోయాడన్నారు. నిన్ను నమ్మిన కార్యకర్తలు నీకు ఎన్నికలు చేసిన నాయకులను గాలికి వదిలేసి, పారిపోయిన వ్యక్తి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. అందుకే ఆదాల అంటే ఒక మోసం. ఒక నయవంచన. ఒక ధగా. నట్టేట ముంచడం అని టీడీపీ నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి అన్నారు.

# మంత్రి డాక్టర్ స్వామిని కలసిన టిడిపి ఎమ్మార్పీఎస్ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జూన్ 23)**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయస్వామిని ఆదివారం మంత్రి స్వామి స్వగృహమైన నాయుడుపాలెంలో శాలువా బుకేతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, టిడిపి ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజు, గురిజాల ప్రసాద్, జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, తదితరులు కలిశారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

ఒంగోలు నగరంలోని 14వ డివిజన్ సంతపేటలో బ్రహ్మకుమారిస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొన్నారు. అనంతరం పూజలు నిర్వహించారు.

# విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అందుకోవాలి

## పద్మశ్రీ సంతోష్ యాదవ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

జై శ్రీకృష్ణ బిసి సమితి సంస్థ తరఫున ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాల్లో 2024 వ సంవత్సరంలో ఎస్ఎస్సి పరీక్షల్లో 500 మార్కులు అంతకంటే ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థులకు ఒక్కో మండలం నుంచి ప్రభుత్వ స్కూల్లో చదివిన విద్యార్థులకు ముగ్గురు , ప్రైవేట్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు ముగ్గురు చొప్పున మొదటి బహుమతి 3000 రూపాయలు రెండో బహుమతి రూ.2000లు, మూడో బహుమతి రూ.1000 చొప్పున మొత్తం 138 మందికి నగదు బహుమతులు అందజేసే కార్యక్రమం ఆదివారం ఒంగోలు పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగింది. ద్రావిడ దేశం వి.కృష్ణారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రపంచం మొత్తం మీద ఎవరెస్టు శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన మొట్టమొదటి మహిళ పద్మశ్రీ సంతోష్ యాదవ్, విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ బి.వి. రమణ కుమార్ పాల్గొని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పద్మశ్రీ సంతోష్ యాదవ్ ప్రసంగిస్తూ విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలతో అత్యున్నత శిఖరాలను అందుకోవడంతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా గౌరవించాలన్నారు. స్వయం కృషితో డాక్టర్ అయి కనిగిరిలో ప్రముఖ వైద్యులుగా చలామణి అవుతున్న డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ ఈ కార్యక్రమానికి అయ్యే మొత్తం ఖర్చును తానే అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. మరో ముఖ్య అతిథి బీవీ రమణ కుమార్ మాట్లాడుతూ ఈ సంస్థలోని సభ్యులందరూ ఎంతో కృషి చేస్తే గాని ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేయటం సాధ్యపడదని కొనియాడారు. విద్యతో పాటు క్రీడలను కూడా తమ పిల్లలకు నేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు హితవు పలికారు. ఈ సంస్థ వ్యవస్థాపకుడు ద్రావిడ దేశం కృష్ణారావు ప్రసంగిస్తూ తాను చిన్న వయసులో చదువుకునేటప్పుడు అనేక ఆటుపోటులను ఎదుర్కొన్నానని తల ఎదుగుదలకు కూడా ఎంతోమంది సాయపడ్డారని, అదేవిధంగా విద్యార్థులు కూడా సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ ప్రసంగిస్తూ ముఖ్యంగా విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందించాలనే ఒక మంచి ఉద్దేశంతో ప్రోత్సాహ బహుమతులు అయ్యే ఖర్చును భరించానని ముందు ముందు ఐఏఎస్ , ఐపీఎస్ కోచింగ్‌కు వెళ్లే విద్యార్థులకు కూడా ప్రోత్సాహాన్ని ఇచ్చే ఆలోచన ఉందని సభికుల కరతాళ ధ్వనుల మధ్య అన్నారు. మేకల హరికృష్ణ యాదవ్ విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళిక గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అడకా స్వాములు



కమిటీ సభ్యులు డాక్టర్ కాకు శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యాయులు రవికిరణ్ యాదవ్, పిచ్చయ్య యాదవ్, పేగడ శ్రీనివాస కృష్ణ, రంజిత్ కుమార్, గురు ప్రసాద్, బంక చిరంజీవి,నాగం వెంగయ్య (చంటి) తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి కుమారి లావణ్య, లహరి, సావిత్రిబాయి , ఫూలే ఏకపాత్రాభినయంతోపాటు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.






# ఘనంగా కనిగిరిలో శోభాయాత్ర

## పట్టణంలో ర్యాలీ

## పెద్ద ఎత్తున తరలివచ్చిన హనుమాన్ భక్తులు








**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 23)**

కనిగిరి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్రను వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి ప్రారంభం కాగా హనుమంతుడి విగ్రహానికి పూజారులు జి.రామస్వామి,సాదు చలపతిరావు, శబరి ,సురభి సాయి ఆధ్వర్యంలో






హనుమంతుడి విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం హారతులు ఇచ్చి యాత్రను ప్రారంభించారు. అక్కడ నుంచి గార్ల పేట రోడ్డు వరకు సాగింది . అడుగడుగునా హనుమాన్ భక్తులు జైశ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ యాత్రలో యువకులు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. యువత ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ యాత్రలో కనిగిరి పట్టణ ప్రముఖులతోపాటు తెలుగుదేశం, వైసిపి ,బిజెపి, పార్టీ నాయకులు యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంగ రాజు సాయి మనోజ్, బిజెపి నాయకులు అడిదం అనిల్, సింగంపల్లి రాంప్రసాద్, చలపతిరావు సాదు, హిందూ శర్మ, రాంప్రసాద్, హనుమాన్ శోభాయాత్ర కమిటీ నాయకులు అడిదం అనిల్, వెంకట్, పైడిమర్రి ప్రసన్న, గోనుగుంట పవన్, వివి మనోహర్ రావు, నగర కంటి సుబ్బారావు, తిప్పలూరి శ్రీనివాస్, రామశర్మ, తమ్మినేని వెంకటరెడ్డి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.







# డయోరియా చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించిన కలెక్టర్ ఎం హరి నారాయణన్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 23)**

నెల్లూరు నగరంలోని సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో గల జయభారత్ హాస్పిటల్ లో డయోరియా లక్షణాలతో చికిత్స పొందుతున్న ఆరుగురు చిన్నారులను జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ పరామర్శించారు. తిరుపతి జిల్లా గూడూరు సమీపంలోని చెన్నూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లోని పదిమంది విద్యార్థులకు డయేరియా లక్షణాలు కనిపించడంతో నలుగురు విద్యార్థులను గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు, ఆరుగురు విద్యార్థులను నెల్లూరులోని జయ భారత్ హాస్పిటల్ కు తీసుకొచ్చి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఆదివారం ఉదయం జయ భారత్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని కలెక్టర్ హరి నారాయణన్ స్వయంగా పరిశీలించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులందరూ ఆరోగ్యంగా ఉన్నారని, అన్ని పరీక్షల రిపోర్టులు బాగున్నాయని కలెక్టర్‌కు వైద్యాధికారులు వివరించారు. రెండు రోజుల నుంచి ఆసుపత్రిలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మందా రాణి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అవసరమైన అన్ని వైద్య చికిత్సలు అందిస్తూ నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, చిన్నారులందరూ పూర్తిగా కోలుకునే వరకు వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మందా రాణి, గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బేబీ రాణి, వైద్యులు డాక్టర్ సి వి సుబ్రహ్మణ్యం, డాక్టర్ వెన్నెల, డిప్యూటీ మేనేజర్ మనోహర్, తదితరులున్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు వారి చాంబర్‌లో బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన సి.హనుమంత రావు, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి నిర్వహణలో ప్రకాశం జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. సదరు సమావేశాలకు ఆయా సంఘాలకు సంబంధించిన జెడ్పీటీసీ సభ్యులు, అదేవిధంగా దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ , కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం. మాలకొండయ్య , జిల్లా అధికారులు హాజరయ్యారు. ఐదో కమిటీకి మారెడ్డి అరుణ, 6వ కమిటీకి చుండి సుజ్ఞానమ్మ అధ్యక్షత వహించారు. సభ్యులకు పంపబడిన అజెండా ప్రకారం ముందుగా 2వ స్థాయీ సంఘం అయిన గ్రామీణాభివృద్ధి శాఖపై అలాగే 1, 7 స్థాయీ సంఘాలు పనులు, ఆర్థిక విషయాల పై సమీక్షించేందుకు మూడు జిల్లాలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. అనంతరం 3, 4 స్థాయీ సంఘాలు వ్యవసాయం, విద్య, వైద్య సమీక్ష 5వ, 6వ స్థాయి సంఘం అయిన స్త్రీ, శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమం సమీక్షా సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సంతృప్తికరమైన సమాచారం ఇచ్చారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com